పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్ర పురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖాధి కారులు ఎస్. అప్పలరాజు, ఎల్.వి. ప్రతాప్‌లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల సమర్థాలు, మధ్యాహ్నభోజనం, పాఠశాల రికార్డులను, పాఠశాల పరిసర ప్రాంత మౌళిక సదుపాయాలను అలాగే విద్యార్థులకు సంబంధించిన లెసన్ ప్లాన్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలల సమయపాలన, మధ్యాహ్నభోజన మెను వంటివి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు.

రెవిన్యూ సమస్యలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన భూ సమగ్ర సర్వే చేసి పంచాయతీలో సమస్యలుంటే పరిష్కారం కోసం గ్రామసభల నిర్వహించినట్లు డిప్యూటీ తహశీల్దార్ గిరి అన్నారు. శుక్రవారం మండల మెట్టూరు, బైపల్లి పంచాయతీలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులుంటే సరిదిద్దేందుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ పవిత్ర, విఆర్‌వో ఇందిరప్రియదర్శిని, సర్వేయరు నరసయ్య, విఆర్ఎ కవితతో పాటు రైతులు పాల్గొన్నారు.

నేడు బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర-పలాస: పలాస మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి ఉంగ ప్రవీణ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఎన్.రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బడ్జెట్ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ఏఐవైఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన జేసీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 2024 క్యాలెండర్‌ను శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

7న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈనెల 7వ తేదీ ఆదివారం సంతబొమ్మాళి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ డిఇఇ శ్రీనివాసరావు, ఈఈ శంకరరావులు తెలిపారు. 33 విద్యుత్ కెవి స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో విద్యుత్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం జరుగుతుంది, కావున ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని వారు తెలిపారు. 33 కెవి పరిధిలో చాలా గ్రామాల్లో విద్యుత్ తీగలపై చెట్లు పెరిగి కొమ్మలు పడడం వల్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగు తుందని, చెట్లుతొలగించే క్రమంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని, మండలంలో కల విద్యుత్ వినియోగదారులు, ప్రజలు గమనించి, సహకరించవలసిందిగా వారు కోరారు.

ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయితీలోకల ఆర్ మరువాడలో ప్రజల సౌకర్యార్థమై ఏడు చోట్ల సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసరాజు తెలిపారు. ఆర్ మరువాడ గ్రామదేవత నీలమ్మతల్లి ఆలయం వద్ద ఏర్పాటుచేయగా, ప్రజలకు అందుబాటులో ఉన్న మిగతా చోట్ల ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వారితో పాటు మరువాడ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ సుగ్గు సీతయ్య, వార్డు మెంబర్ తిప్పాన వసంతరెడ్డితోపాటు, గ్రామపెద్దలు, యువకులు బెంచీలు ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జోగి చెరువులో 'అక్రమ' ఇళ్ళ నిర్మాణాలు

- నిలుపుదల చేసిన పంచాయితీ అధికారులు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలోని జోగి చెరువులో గత కొన్ని రోజుల నుండి నిర్మాణం జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాలను పంచాయితీ అధికారులు శుక్రవారం నిలుపుదల చేశారు. జోగి చెరువు గర్భంలో మూడు ఇళ్ళు నిర్మాణాలు చేస్తున్న ఇళ్ళ యజమాని, నేతింటి సింహాచలంకు మేజర్ పంచాయితీ ఈవో, సవర చిన్నారావు కలిసి, ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు గర్భంలో ఇళ్ళు నిర్మాణాలు చేయటం చట్ట వ్యతిరేకమని తెలిపారు. అంతేకాక ప్రభుత్వ స్థలాల్లోనూ, చెరువు గట్లపైన, చెరువు గర్భంలో ఇంటి నిర్మాణాలు చేసినట్లయితే జిల్లా అధికారుల దృష్టిలో పెట్టి, నిర్మాణాలను తొలగించటం జరుగుతుందని అన్నారు. గతంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు కూడా చెరువులో నిర్మిస్తున్న ఇళ్ళను పరిశీలించి, పనులు నిలిపివేయాలని ఇళ్ళ యజమాని, నేతింటి సింహాచలంకు హెచ్చరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వో, పాలంకొండ తాతబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 68.50 లక్షలకు నారాయణవలస సంత వేలంపాట ఖరారు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: నారాయణవలస గురువారపు సంత వేలంపాటను అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి గ్రామానికి చెందిన రొంగలి సింహాచలం 68లక్షల 50వేల రూపాయిలకు సొంతం చేసుకున్నారు. ఏప్రిల్ 2024 నుంచి ఏప్రిల్ 30, 2025 సంవత్సరంకు సంబంధించిన మండలం నారాయణవలస గురువారం సంత అశీల వసూళ్ల సంబంధించిన వేలం పాట శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో తర్ర గణపతి, సింహాచలం పాల్గొనగా అధికారులు రూ. 67.50 లక్షలకు పాటను ప్రారంభించగా సింహాచలం రూ. 68.50లక్షలకు ఖరారు చేసుకున్నారు. అయితే గత సంవత్సరం వేలం పాటతో పోల్చితే సుమారు రూ. 20లక్షలకు పైగా తగ్గింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరెండెంట్ సంపతిరావు రాజేశ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని జమ్ము పంచాయితీ రావాడ పేట గ్రామం జాతీయ రహదారి వద్ద ప్రభుత్వం నిర్మాణం చేసిన జగనన్న కాలనీ జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య బస్ షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీవాసులకు ఈ బస్‌షెల్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు, పొట్నూరు సాయిప్రసాద్, వైసిపి నాయకులు, ధర్మాన బువ్వాజీ, కనపల అరవింద్, కోటిపల్లి శ్రీనివాసరావు, కల్లేపల్లి లక్ష్మణరావు, మానెం శివ, నేతింటి సింహాచలం, కొంగరాపు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : ఆరోగ్య సురక్ష పేద ప్రజలు పాలిట రక్ష అని ప్రతీ ఒక్కరూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు నిచ్చారు. శుక్రవారం హిరమండలం-2 సచివాలయంలో ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం హిరమండలం పిహెచ్‌సి ఆరోగ్య కేంద్రం వైద్యులు సిహెచ్ సాయిగీత, డా. ఫరూక్ హుస్సేన్, సిబ్బంది నిర్వహించారు. ఈకార్యక్రమనికి ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ ప్రతీఒక్కరు సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యవంతులు కావాలని పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంను చేయాలని ఎమ్మెల్యే కోరారు. 129 మందికి వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, ఈఓ ఏ నర్సింగ్ రావు, సర్పంచ్ డి సుందరమ్మ, వైస్సార్సీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూనబద్రలో బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ

అరు సంక్షేమ పథకాలు ప్రచారం

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన బాబు శ్యూర్టిటీ భవిష్యత్‌కు గ్యేరెంట్ ఆరు సంక్షేమ పథకాలకు సంబంధించి మండలం గూనబద్ర, గూనబద్ర ఆర్ఆర్ కోలనీ గ్రామాల్లో శుక్రవారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజిక ఇంఛార్జి కలమట వెంకటరమణమూర్తి ప్రజలకు వివరించారు. ఈ పథకాలు పై పార్టీ ప్రచురించిన కరపత్రాలను వారికి పంపిణీ చేశారు. కొందరు మహిళలు తమ గడపకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కలమటకు నుదుటన తిలకం దిద్ది స్వాగతం పలకడం కనిపించింది. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టిన విధానాన్ని టీడీపీ శ్రేణులు వివరించారు. రానున్న టీడీపీ ప్రభుత్వం వంశధార ప్రోజెక్ట్ నిర్వాసితులకు తప్పకుండా న్యాయం చేస్తుందని మాజీ కలమట అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు సీతారాం మాస్టర్ గేదెల సోమేశ్వరరావు ట్టాంపల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కళా ఉత్సవాలకు కవిటి విద్యార్థి దేవరాజు ఎంపిక

విశాలాంధ్ర-కవిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 14, 15వ తేదీల్లో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలలో 3డి ఆర్ట్స్ విభాగంలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సూరాడ దేవరాజు ప్రథమ స్థానం సంపాదించి జాతీయస్థాయి కళా ఉత్సవాలకు అర్హత సాధించాడు. ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొనబోతున్నాడు. జాతీయ స్థాయిలో కూడా రానించి బహుమతి సాధించాలని ఢిల్లీ బయలుదేరుతున్న సూరాడ దేవరాజును శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు పి.బి.కె శర్మ, యు.గిరిబాబు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు, కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, దుద్ది ధర్మారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మొగిలిపురి కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరావు, వెంకటరావు, కృష్ణారావు, వాసుదేవరావు, అరుణ కుమారి, జ్యోతికుమారి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర-సోంపేట : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ డాక్టర్ దాసు పేర్కొన్నారు. ఈ మండలం బారువలో సర్పంచ్ రజనికుమారితో కలిసి శుక్రవారం 3వేల రూపాయల పింఛను పంపిణీ ప్రారంభించారు. గత ప్రభుత్వం పింఛను మొత్తాన్ని నామమాత్రంగా చెల్లించిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం పెద్దమొత్తంలో పింఛను అందించి ప్రజాసంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తడక యశోద, జెసిఎస్ కన్వీనర్ బుద్ధాన శ్రీకృష్ణ, తడక జోగారావు, శిలగాన భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

సారవకోటలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : సారవకోట మండలం రామకృష్ణపురం సచివాలయం పరిధి రామకృష్ణపురం, మదనాపురం పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, సారవకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఇందిరా విజ్ఞాన్ భవన్లో పిసిసి ప్రధాన కార్యదర్శి పైడి నాగభూషణరావు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయం ఆమె సముచితమైన నిర్ణయంకి మేము హర్షం వ్యక్తం చేస్తున్నాం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారు,అదే స్థాయిలో ఈ దేశానికి గాంధీ కుటుంబం నుండి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన ధ్యేయంగా పనిచేశారు, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఎంతో గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన మరణాంతరం వైయస్ వారసులుగా షర్మిలమ్మ రాజకీయ రంగప్రవేశం చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి తన వంతు కృషి చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయయంగా తన తండ్రి ఆశయ బటను తాను చేపట్టారు పట్టారు అదే క్రమంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఆమె చేరడం ఈ దేశ, రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే పూర్వ వైభవం మరల వస్తుందని మా ఆశాభావం బిజెపి ఇతర ప్రాంతీయ పార్టీల క్షుద్ర రాజకీయాలను తిప్పి కొట్టి ఈ రాష్ట్ర ప్రజల కోరిక నెరవేర్చడం కోసం మరల కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవం తీసు కొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం మా అందరికీ చాలా సంతోషదాయకం కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అరాచకపాలన అందమొందించ దానికి ఇదే మంచి తరుణం కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవంకి కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులు పునరాలోచించాలని తిరిగి కాంగ్రెస్ పార్టీకి రావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం 2024లో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ పత్రికా సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దేశెళ్ల గోవింద మల్లిబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కె వి ఎల్ ఎస్ ఈశ్వరి, మాజీ ఈకో రైల్వే సలహాదారుడు మంత్రి నరసింహమూర్తి, అంబటి దాలి నాయుడు,జివి నాయుడు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలాకి: పేద ప్రజల అభ్యున్నతి వారి ఆకాంక్షలకు కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదనరావు అన్నారు. శుక్రవారం విశాలాంధ్ర తో మాట్లాడారు. ఎందరో నాయకులకు ఓనమాలు నేర్పిన పార్టీ కాంగ్రెస్ ని గుర్తు చేశారు. పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఆ మేరకే తెలంగాణలో విజయం సాధించినట్లు చెప్పారు. ఆ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ లో ప్రజల ముందుకు వెళు తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఎందరో సీనియర్ నాయకులు కాంగ్రెస్ వాదిగా ఉన్నారని వారందరినీ కలుపుకుని ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. పార్టీ నిర్ణయం మేరకు సేవలందిస్తున్నట్లు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఎందరో తనతో కష్టసుఖాలు పంచుకున్నట్లు అందుకు మనోధైర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఆమదాలవలస: షర్మిల రాక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శ్రేణుల్లో రాజకీయా నూతన ఉత్సాహాన్ని అందించిందని పిసిసి ప్రధాన కార్యదర్శి అన్నాజీ రావు అన్నారు. తెలంగాణ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీని, జాతీయ కాంగ్రెస్ లో విలీనం చేసి ఎస్ షర్మిల తమ పార్టీలో చేరడం పట్ల తాము హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నామని సనపల అన్నాజీ రావు ఒక ప్రకటనలో కొన్నారు. ఇప్పటికే ఎంతో ఉత్తేజం తో పరుగులు తీస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ లో షర్మిల రాక మరింత ఉత్సాహం నింపు తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నేతృ త్వంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డి సహకారంతో షర్మిల ప్రభావంతో పార్టీ వచ్చే ఎన్నికల్లో ముందుకు దూసుకుపో తుందని ఆయన ఆ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశా రు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పోటీగా నిలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ సానుభూతి పరులంతా తిరిగి పార్టీలోకి వచ్చేందుకు అడుగులు వేస్తున్నట్లు వివరించారు.

టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మిక చైతన్య బస్సు యాత్ర

- అచ్చెన్నాయుడు చేతులమీదుగా ప్రారంభం

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు టీఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక చైతన్య బస్సుయాత్ర నేడు ప్రారంభం అవుతుంది అని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామ రాజు గురువారం టెక్కలి తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో టీఎన్టియుసి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఇందిరమ్మ జంక్షన్ నుండి మధ్యాహ్నం 2.00 లకు ప్రారంభోత్సవం చేయటం జరుగుతుందని కావున టెక్కలి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు రావు. టీఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబూరు సింధూజ, టీఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.మల్లికార్జునరావు, టెక్కలి నియోజకవర్గ టీఎంటీయుసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సామాజిక చైతన్యసభ విజయవంతం చేయండి

ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ రజని ఎన్ఈఆర్ పిలుపు

విశాలాంధ్ర-రణస్థలం : వైసీపీ బిసి వ్యతిరేక విధానాలు నిలదీస్తూ భారతీయ జనతా పార్టీ విశాఖపట్నంలో పెద్ద ఎత్తున బిసి సామాజిక చైతన్య సభను 07 జనవరి(ఆదివారం) రోజున నిర్వహిస్తున్నదని కావున ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిసి నాయకులు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి రజని ఎన్ఈఆర్, బిజెపి ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈసభ ద్వారా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాదయాత్రలో, వైసీపీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని బీసీలకు జీరో బడ్జెట్ నిధులతో పాలన చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని,56 బిసి కుల కార్పొరేషన్లకు నిధులు లేవు. కార్పోరేషన్ చైర్మన్ డైరెక్టర్లకు విధులివ్వకుండా అవమా నించారని అధికారాలు లేని బిసి కమిషన్ ఏర్పాటు చేశారని మోసపూరిత వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేలా పెద్ద ఎత్తున బిసి నాయకులు పాల్గొనాలని ఆమె మనవి చేశారు ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మీసాల హేమలరావు, ఓబీసీ కార్యవర్గ సభ్యులు మజ్జి నారాయణ రాజు, లావేరు మండలం ప్రధాన కార్యదర్శి ఇప్పర్తి అదియ్య, ఓబీసీ మండలం సెక్రటరీ వెల్దుటి ప్రసాద్ పాల్గొన్నారు.

చింతామణి అమ్మవారికి బంగారు కనుబొమలు బహూకరణ

విశాలాంధ్ర-కవిటీ: మండల కేంద్రమైన కవిటి శ్రీ చింతామణి అమ్మవారికి అదే గ్రామానికి చెందిన పిరియ ప్రశాంతి రవి దంపతులు ముప్పావు తులం బంగారు కళ్ళు,కనుబొమలు బహుకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీచింతామణి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు పూడి లక్ష్మణరావు, పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు సమక్షంలో అమ్మవారికి బంగారు కళ్ళు, కనుబొమలు బహు కరించారు. ఈకార్యక్రమంలో పొల్లాయి లక్ష్మణమూర్తి, బెందాలం రంగారావు, వెంకటరావు, కిరణ్, అమ్మ వారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెంచిన రూ.3 వేలు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తూరు : ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం మన జగనన్న ప్రభుత్వం పింఛెన్ కనుక ను 3 వేల రూ.లు కు పెంచడం జరిగింది ఇచ్చినమాట నిలబెట్టుకోవడం వైయస్ కుటుంబానికే చెల్లింది అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం కొత్తూరు ఎంపిడిఓ కార్యా యంలో పెరిగిన పింఛెన్ పంపిణీ కార్యమంలో ఆమె పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ వడాల కృష్ణవేణి, పియేసియేస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లే శ్రీనివాస రావు, వైసీపీ మండల ఉపాధ్యక్షులు గండి వలస ఆనందరావు తదితరలున్నారు.

పరిమితికి మించి లావాదేవీలపై సమాచారం అందించాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం క్రైం : రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, చట్టవిరుద్ధమైన, పరిమితికి మించిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలపై సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధ్యక్షతన వివిధ బ్యాంకు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపైన సూచనల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు, అక్రమ నగదు స్వాధీనం పై భారత ఎన్నికల సంఘం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని ఎస్పీ తెలిపారు.ఎన్నికలను స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు నగదు లావదేవీలపై బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు.

భువనేశ్వరి చేసిన పరామర్శలు అన్నీ బూటకమే

- వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస : నారా భువనేశ్వరి శ్రీకాకుళం జిల్లాలో ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని బూర్జ మండలం తోటవాడ, ఆమదాలవలస మండలం పాత నిమ్మతొర్లాడ, దన్నానపేట గ్రామాల్లో చంద్రబాబును అరెస్టు చేయడంతో గుండె ఆగి చనిపోయారని చేసిన పరామర్శలు అన్నీ భూటకమని ఇక్కడ కూన రవికుమార్, అక్కడ చంద్రబాబు చేస్తున్న శవరాజకీయం లో భాగమేనని వైయస్సార్సీపి ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ జిల్లాలో అందరూ చంద్రబాబు అరెస్టును సమర్థించి ఆనందించిన వారే తప్ప బాధపడినవారు ఒక్కరూ లేరని, ఎందుకంటే శ్రీకాకుళం జిల్లాకు చంద్రబాబు ద్రోహం చేసాడే తప్ప చేసిన మేలు ఇసుమంతైనా లేదని అలాంటిది చంద్రబాబు అరెస్టైనందుకు ఈ జిల్లాలో గుండె ఆగి చనిపోయేంత అవసర మేముంటుందని రవికుమార్ ప్రశ్నించారు. గురువారం భువనేశ్వరి ని, కూన రవికుమార్ దగ్గరుండి తీసుకెళ్లి పరామర్శ చేయించిన ముగ్గురు దీర్ఘకాలిక రోగాలతో వేర్వేరు కారణాలతో కాలంచేసిన వారని, కావాలంటే ఆయా గ్రామాల్లోకి వెళ్ళి గ్రామస్థులను విచారణ చేస్తే నిజం తెలుస్తోందని రవికుమార్ అన్నారు. ఇలాంటి శవ రాజకీయాలు చేయడం, చంద్రబాబుకు అలాగే ఇక్కడ కూన రవికుమార్‌కు పరిపాటేనని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. చంద్రబాబు జిల్లాకు చేసిన అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి చెప్పుకొని ఓటు అడగలేని పరిస్థితిలో తెలుగుదేశంపార్టీ నాయకులు న్నారని అందుకే ఇటువంటి శవరాజకీయాలు చేస్తున్నారని, ఎన్ని చేసినా కూన రవికుమార్ అవినీతిని ఆమదాలవలస నియోజకవర్గ ప్రజలు మరిచిపోరని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఛీత్కారం టిడిపి నాయకులకు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దానేటి రామోహనరావు, సంపతిరావు ప్రతాప్ కుమార్, అన్నెపు క్రిష్ణ, చింతాడ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎఫ్ నిధులతో బస్ షెల్టర్ నిర్మాణం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం కొమనాపల్లి జంక్షన్ వద్ద సీఎం డిఎఫ్ నిధులు రూ 5 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణానికి రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈయనతోపాటు జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హోంగార్డుకు తోటి సిబ్బంది ఒక రోజు వేతనం అందజేత

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా హోంగార్డ్స్ విభాగం నందు పనిచేస్తూ గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డ్ ఎల్.కృష్ణమూర్తినకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా హెూంగార్డ్స్ అందరూ స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చిన వారి ఒకరోజు వేతనం మొత్తానికి రూ.4.20 లక్షల నగదు చెక్కును ఎస్పీ జి.ఆర్.రాధిక అందజేశారు. ఆయన నందిగామ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే వారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డుగా రిటైర్డ్ అయినప్పటికీ మీరు పోలీస్ శాఖలో ఒక భాగమనని భవిష్యత్తులో మీకు ఎటువంటి అవసరం ఉన్న, పోలీసు శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూం గార్డు ఆర్ఐ కె.వి.నర్సింగరావు ఉన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలము వడ్డితాండ్ర గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురుని అరెస్టు చేసినట్లు నౌపడ ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారనీ. ఈమేరకు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసి వారి నుండి రూ. 3400 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

బేసి గ్రామంలో పింఛన్ల సందడి

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం బేసి రామచంద్రాపురంలో 3వేల రూపాయల పింఛన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు. జెసిఎస్ కన్వీనర్ బుద్ధాన శ్రీకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ బుద్ధాన రోహిణి, ఎంపీటీసీ వాశెట్టి సుజాత, ఉపసర్పంచ్ హైమావతి, సి.హెచ్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులందరూ ఒకే చోటుకు చేరి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీని గెలిపిస్తే పథకాలు నిలిచిపోతాయి : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలన్ని నిలిపేస్తారని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం పలాస పురుషోత్తపురంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెంచిన 3000 రూపాయలతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశారని, మున్సిపాలిటీ పరిధిలో 6350 మందికి పింఛన్లు అందించడం జరిగిందన్నారు. గతంలో పింఛన్లు కోసం రోజుల తరబడి నిరీక్షించే వారని, నేడు 1వ తేదీన ఇంటికి వాలంటీర్లు వచ్చి పింఛన్లును అందిస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ పథకాల ద్వారా వారి ఖాతాల్లో జమ చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు డబ్బులు పంచేస్తున్నారని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పెట్టి శ్రీలంక, నైజీరియాలా తయారు చేస్తున్నారని ఆరోపిస్తూ సంక్షేమ పథకాలు నిలుపుదలకు కోర్టుల్లో కేసులు వేసే కార్యక్రమం చేస్తున్నారని, దీనిని ప్రజలు గమనించాలని కోరారు. రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అధికారం కోసం చంద్రబాబు నాయుడు అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మవద్దని, 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబునాయుడు ఎందుకు ఇటువంటి పథకాలు ప్రజలకు అందించలేక పోయారని ప్రశ్నించారు. టీడీపీ పాలనలో ఒక్క పథకం పేరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎన్నికలు మరో రెండు నెలల్లో రానున్నాయని, ప్రజలకు వైసీపీ ప్రభుత్వం మంచి చేసి ఉంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించేందుకు ఓటు వేయాలని అన్నారు. అలా కాకుండా ఇచ్చిన హామీలు అమలు చేయని చంద్రబాబునాయుడు గెలిపిస్తే సంక్షేమ పథకాలన్నింటిని తొలగిస్తారని, దీనిని ప్రజలు గుర్తించి మంచి చేసిన పార్టీకి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ వైస్‌చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర క్రిష్టారావు, కమిషనర్ నాగేంద్రకుమార్, కౌన్సిలర్ సనపల సింహాచలం, బోర చంద్రకళ, వైకాపా నాయకులు బడగల బల్లయ్య, అంబటి ఆనందరావు, బల్ల శ్రీనివాస్, దున్న సత్యం, మార్పు యుగంధర్ పాల్గొన్నారు.

ప్రజల కష్టం తెలిసిన నాయకుడు మన ముఖ్యమంత్రి

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజల కష్టాలను తెలుసుకొని అవి సమయానికి అమలు చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డియని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. అమె శుక్రవారం మండలం కిష్టుపురం సచివాలయం పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అధ్వర్యంలో పెంచిన పింఛన్లు రూ. 3వేలును అవ్వాతాతలకు వీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత టిడిపి పాలనలో పింఛన్‌లు కోసం ఎంత ఇబ్బంది పడేవారో మీకు తెలుసని క్యూలో నిలబడి వేచి ఉండి తెచ్చుకునేవారని ఈ ప్రభుత్వంలో ప్రతినెల ఉదయాన్నే ఇంటి వద్దకు వాలంటీర్లు వచ్చి పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని వివరించారు. అయితే ప్రస్తుత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతీ ఒక్కటీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులకు ఇచ్చే సామాజిక ఫించన్ మొత్తాన్ని రూ. 3వేలకు పెంచి, నూతన సంవత్సర కానుకగా వారికి అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలు, హామీల అమలు వైనంపై ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అని కొనియాడారు. త్వరలోనే జరిగే ఎన్నికల్లో మరోసారి జగన్ మోహనరెడ్డికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొడ్డు వెంకటరమణ, ఎంపీటీసీ బొడ్డు చెంచులు, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైకాపా నాయకులు పేడాడ వెంకటరావు, సచివాలయ అధికారులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా 'నిరుద్యోగ' యువతకు వరం

- పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రతీ యేటా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు వరమని పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డా.కృష్ణచైతన్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని, నియోజకవర్గానికి పలు కంపెనీల ప్రతినిధులు వచ్చి, యువత అర్హత బట్టి ఉద్యోగాలు కల్పించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, పి.బి.సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగ యువత ఎంపిక కానట్లయితే వారు స్కిల్ హబ్స్ ట్రైనింగ్ సెంటర్‌లో చేరి, వారి యొక్క నైపుణ్యాలు పెంచుకొని తదుపరి నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొని, ఉపాధి సంపాదించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సెట్‌శ్రీ సిఈవో, ప్రసాదరావు, ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏడిఏస్టీఈ, బి.చంద్రమౌళి, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, ఎం.వంశీ కృష్ణ, ఎమ్ఐఎస్, హెచ్.ఆర్, ఎన్ శ్రీనివాసరావు, నాన్ టెక్నికల్ ఆఫీసర్, బి.సాయిరాం, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, రవి, అన్నాజీరావు, ఏపిఎస్ఎస్డిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సవర చిలకమ్మ పోరాట స్ఫూర్తితో ఆదివాసీ ఉద్యమం సాగాలి

విశాలాంధ్ర-మందస: శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ఆదివాసీ వీర వనిత సవర చిలకమ్మ పోరాట స్ఫూర్తితో ఆదివాసీ ఉద్యమం సాగాలని అఖిల భారత ఆదివాసీ వేదిక (ఏ.ఐ.టి .ఎఫ్) జాతీయ కమిటీ సభ్యురాలు ఎస్. జయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం చిలకమ్మ 28వ వర్ధంతి సందర్భంగా మందస మండలం ఆదివాసీ గ్రామం కొండలోగాంలో గల చిలకమ్మ స్మారక స్థూపం వద్ద నిర్వహించిన ఆదివాసీ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆదివాసీల హక్కులకు రక్షణగా ఉన్న చట్టాలను పాలకవర్గాలు బుట్ట దాఖలు చేసి, ఆదివాసీల హక్కులను కాలరాయడానికే పూనుకుంటున్నాయని, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ - బిజెపి ప్రభుత్వం మరింత ఫాశవికంగా వ్యవహరిస్తూ బహుళ జాతి సంస్థలకు, బడా కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను దోచిపెడుతోందని జయలక్ష్మి అన్నారు. వీరి దోపిడీకి అడ్డుగా ఉండే అన్ని చట్టాలను సవరించడానికి, రద్దు చేయడానికి పూనుకుంటూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను, నిబంధనలను తుంగలో తొక్కుతోందని విమర్శించారు. అందులో భాగంగానే నేడు మోడీ ప్రభుత్వం 1980 నాటి అటవీ సంరక్షణ చట్టంలోని నిబంధనలకు సవరణలను తెచ్చిందని, ఈ నూతన అటవీ సంరక్షణ చట్టం-2023 లోని నిబంధనలకు చేసిన సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం అటవీ భూములను, అడవిలోని విలువైన సంపదను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి సిద్ధమైందని అన్నారు. ఆదివాసీలను, ఇతర అటవీ నివాసులను అడవి నుండి తరిమివేసి వారి జీవితాలను రోడ్డున పడేయడానికి ప్రయత్నాలు చేస్తుందని తరతరాలుగా బ్రిటీష్ కాలం నుండి తమ రక్త తర్పణలతో ఆదివాసీలు అనేక పోరాటాలు, ఉద్యమాలను సాగించి సాధించుకున్న చట్టపర హక్కులను, రాజ్యాంగపర రక్షణలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసే కుట్రలకు దిగిందని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ద్వారా సంక్రమించిన హక్కులు, ఆదివాసీల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణగా ఉన్న 1/70 రెగ్యులేటింగ్ చట్టం, ఆదివాసీల గ్రామ సభలకు విస్తృత అధికారాలను కల్పించిన 'పీసా' చట్టం, పోడు భూములపై హక్కు పత్రాలను పొందే అటవీ హక్కుల చట్టం-2006 వంటి ఎన్నో ఆదివాసీ రక్షణ చట్టాలు, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ చట్టం-2023 వల్ల రద్దవుతాయని ఆయన అన్నారు. అటవీ భూములన్నీ దోపిడీ వర్గాల పరమై ఆదివాసీలు అడవి నుండి తరిమివేతకు గురవుతారనీ అడవులు, అటవీ సంపద కార్పొరేట్ కంపెనీల పరమై, ఆదివాసీల జీవితాలు మరింత దుర్భరమవుతాయని రాజశేఖర్ అన్నారు. అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసీలపై ఫారెస్ట్, పోలీసుల దాడులు పెరిగి హింస, అణిచివేత మితిమీరిపోతాయనీ అక్రమ కేసులతో ఆదివాసీలు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ అన్నారు. అంతకు ముందు సిపిఐ (యం.యల్.) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ ఎర్రజెండాను ఎగరవేసి ఆదివాసీ సభను ప్రారంభించారు. ఏఐకేఎంఎస్ శ్రీకాకుళం జిల్లా కమిటి నాయకులు గొరకల బాలకృష్ణ అధ్యక్షత వహించారు. పలు ప్రజా సంఘాల నాయకులు రాపాక మాధవరావు, కుత్తుం హేమక్క, పి.మల్లిబాబు, బర్ల గోపి, జానకమ్మ, రాజులమ్మ, ఆదివాసీ నాయకులు ఢిల్లీరావు, కామయ్య, దశరధ, చంద్రశేఖర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. సభలో 'అరుణోదయ' సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

నూతన పెన్షన్ ధ్రువీకరణ పత్రాల పంపిణీ

- పెన్షన్ 3000కి పెంచడం హర్షించ దగ్గ విషయం : కే వి జి.

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మండల కేంద్రంలో ప్రజాప్రతినిధుల చేతులమీదుగా నూతన పెన్షన్ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినాన్న సీతారాం ఆదేశాల మేరకు సరుబుజ్జిలి మండల కేంద్రంలో ఎంపీడీవో మురళి మోహన్ కుమార్ అధ్యక్షతన నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రతినిధి కేవిజి సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో కె వి జి మాట్లాడుతూ కులాలకు, మతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతుందని పేర్కొన్నారు. ఎటువంటి పక్షపాత ద్వారని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి సత్యనారాయణ చేతుల మీదుగా మొదటి దశలో అర్హత పొందిన 52 మంది అభ్యర్థులకు పెన్షన్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో నిష్పక్షపాతంగా పరిపాలన సాగలేదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అయినా కార్యకర్త చేతిలో గాని, అధికారుల చేతిలోగాని, నాయకులు చేతిలోగాని లేదని కేవలం మీ అర్హతను ఆధారంగా చేసుకుని సంక్షేమ ఫలాలు పంపిణీ జరుగుతుందని అన్నారు. అర్హత ప్రామాణికంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని స్పష్టం చేశారు. అయితే మండలంలో 142 అభ్యర్థులు పెన్షన్కు అభ్యర్థించుకుంటే ప్రస్తుతానికి 52 మంది మాత్రమే అర్హత పొందగలిగారు. ఈ విషయంపై ఎంపీడీవో మోహన్ కుమార్ మాట్లాడుతూ ఇంకొంతమంది అభ్యర్థుల పెన్షన్ ప్రాసెసింగ్ లో ఉందని వారికి ధ్రువీకని వచ్చిన వెంటనే పత్రాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, సరుబుజ్జిలి సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి హరిబాబు, బెండి అప్పలనాయుడు, రావాడ రవికుమార్, కొరపాపు గోవిందరావు, సిపాన లింగం నాయుడు వివిధ పంచాయతీల కార్యకర్తలు అభిమానులు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరమని ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, సంతబొమ్మాళి పిఏసియస్ ఛైర్మన్ కెల్లి జగన్నాయుకులు (గోవిందరావు) అన్నారు. శుక్రవారం ఉమిలాడ పంచాయితీలో ఉమిలాడ పంచాయతీ సర్పంచ్ కెల్లి లక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటువంటి మారుమూల ప్రాంతాలతోపాటు, రాష్ట్రం నలుమూలల జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంతో మంది ప్రజలకు అధునాతనమైన, కార్పొరేట్ వైద్యం లభిస్తుందని వారన్నారు. అనంతరం బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవని రోగులకు ఉచితంగా తనికీలు నిర్వహించి, ఉచితంగా మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయం అధికారులు వాలంటీర్లు పంచాయతీ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

వేతనాలు పెంచేంత వరకు దీక్షలు విరమించం

- తేల్చి చెప్పిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు పెంచుతానన్న వేతనం పెంచేంతవరకు అంగన్వాడీలు దీక్షలు విరమించటం జరగద న్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెరిగిన ధరలకు అనుగుణంగా తమకు వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ వర్కర్ల సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపినా ప్రభుత్వం స్పందించకపోవడం చాలా విచారకరమని, గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇలా మొండివైఖరి అవలంబించలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం స్పందించేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు ఆపేది లేదంటూ వారు కారకండాగా తెలిపారు. అలాగే అంగన్వాడీలకు ఎన్‌జీవో సంఘం నేతలు డివి. రమణ, కూన వలసయ్యలు పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దుంపల సుధర్శన, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెరటి కోళ్ళ పెంపకాన్ని 'డ్వాక్రా' మహిళలు చేపట్టాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలు పెరటి కోళ్ళ పెంపకాన్ని చేపట్టాలని రాష్ట్ర బిసి సెల్ జోనల్ ఇంఛార్జ్, డా.ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో 40మంది డ్వాక్రా మహిళా సంఘ లబ్ధిదారులకు పెరటి కోళ్ళ యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం డా.కృష్ణచైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని, దీనిలో భాగంగా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెరటి కోళ్ళ పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, సుడా ఛైర్మన్, కోరాడ ఆశాలత, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి ప్రతినిధులు కెసిహెచ్.బి.గుప్తా, పొగోటి రాజారావు, రావాడ గోవిందరావు, దండి జయప్రకాష్, నేతింటి ఈశ్వరరావు, ఎంపిడివో, బి.మధుసూధనరావు, వెలుగు ఏసి, ఏపివో, సిసిలు, సిఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధిపై పాడి రైతులు అవగాహన పెంచుకోవాలి

- పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పశువులకు శీతాకాలంలో ఎక్కువ వ్యాప్తి చెందుతున్న గాలికుంటు వ్యాధిపై పాడిరైతులు అవగాహన పెంచుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలో వీరరాఘవపురం, పొన్నాన పేట, హరిశ్చంద్రపురం, చిట్టీవలస, జియ్యన్నపేట, గవరంపేట గ్రామాలలో 589 పశువులకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకాలను వేయటం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందజేస్తున్న గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు తప్పనసరిగా వేయించుకోవాలని సూచించారు. నాలుగుమాసాల దూడల వయసు నుంచి అన్ని వయసు పశువులకు వేసుకోవచ్చునని, మూడు మాసాలు లోపల దూడలకి, అనారోగ్య పశువులకు, నిండు చూడుతో ఉన్న పశువులకు వేయకూడదని తెలిపారు. అలాగే చల్లని వాతావరణంలో అనగా ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈ టీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేసాక ఆరుబయట మేపుకు తీసుకువెళ్ళకూడదని పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రజ్ఞచైతన్య, పశువైద్య సిబ్బంది కుటికుప్పల ముకుందరావు, బలరాం, జ్యోతి, లక్ష్మీనరసమ్మ, ధర్మారావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలం కస్తూరిపాడు సచివాలయం పరిధి కస్తూరిపాడు, దుప్పిలపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని అమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఐదు అంచెల్లో జరిగే ఈ కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణిలు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, యువత, ఇలా ప్రతి ఇక్కరి పజ్రల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, ఈ ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటికి వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, స్థానిక సర్పంచ్ గురువెల్లి ప్రకాష్, గురువెల్లి గోవింద, ఎంపీటీసీ సింగూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు కామేశ్వరరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈనెల 7న చెకుముకి సైన్స్ సంబరాలు, విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం జయప్రదం చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావు, గొంటి గిరిధర్ లు తెలిపారు. గతంలో మొదటి విడత, రెండో విడత పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈనెల 7న శ్రీకాకుళంలో 3వ విడత పరీక్ష జరుగుతుందని వారు తెలిపారు. పరీక్షల్లో తమ సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో 380 పాఠశాల నుంచి 22,000 మంది విద్యార్థులు పాల్గొనగా 240 విద్యార్థులు మూడవ విడత పరీక్షకు అర్హత సాధించారని వారు తెలిపారు. విజేతలకు ముఖ్యమైన అధికారులు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేస్తారని వారు తెలిపారు.

అయోధ్య అక్షింతలు అందరికీ శ్రీరామరక్ష

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : అయోధ్యలో భవ్యమైన రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విశ్వవ్యాప్తంగా జనవరి 1 నుంచి జనవరి 15వరకు జరిగే శ్రీరామ పూజిత అక్షింతల వితరణలో భాగంగా కోటబొమ్మాళి నాయీబ్రాహ్మణవీధిలో శ్రీరామభక్తుడు, నాయీబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యాక్షులు నౌగాపు నాగరాజు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అక్షింతలను అందించారు. అలాగే మండలం సౌడాం పంచాయతీ సూర్యనారాయణపురం గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీరామ భక్తులు పేడాడ ప్రసాదరావు, సతీష్‌లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ అక్షింతలను 22వ తేదీ వరకు ఇంట్లో దేవుని మందిరంలో పెట్టి ఆ రోజున దేవుని వద్ద మూడు, గుమ్మం ముందు రెండు దీపాలను వెలిగించి పెళ్లి కాని వారికి, అనారోగ్యంతో బాదపడుతున్న వారికి ఈ అక్షింతలు వారిపై చల్లడం ద్వారా వారికి అంతా మంచి జరుగుతుందని, అందరూ శ్రీరాముని కృపాకటాక్షాలకు పాత్రులవ్వగలరని వారు పిలుపు నిచ్చారు.

పశువులలో గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు

- పశు వైద్యాధికారి కిరణ్ కుమార్

విశాలాంధ్ర-కవిటి: పశువులలో గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వైద్యాధికారి కిరణ్ కుమార్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని బైరిపురం గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 154 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాది సోకిన పశువులలో 103-106 డిగ్రీల జ్వరం,నోటి నుండి చొంగ కారడం,నోటిలో పుండ్లు ఏర్పడటం,కాలి గుంట్లు,కాళ్ళ డెక్కలలో పుండ్లు,ఆకలి మందగించటం,చూడి పశువులు ఈసుకుపోవటం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నీలయ్య, పాడి రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

25వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల ధర్నా

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న ధర్నా శుక్రవారానికి 25వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం అంగన్వాడీలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.గణపతి, సిపిఎం నాయకులు బమ్మిడి ఆనందరావు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మంజుల, బి.సునీత, కె.జ్యోతి, బి.చామంతి, బి.నిర్మల, జయలక్ష్మీ, నారాయణి, ఆర్.భవానీలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టదా..?

విశాలాంధ్ర-కాశీబుగ్గ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు కాశీబుగ్గ గాంధీ విగ్రహం నిరవధిక సమ్మె చేపట్టారు. శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకున్న సమ్మెలో ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పట్టదా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి నీకో దండం అంటూ పడుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎన్.గణపతి, యూనియన్ నాయకులు సి. హెచ్.మురగన్, ఎం.రవి, దివాకర్, ఎస్.శంకర్, తిరుపతి, ప్రకాష్, సీతమ్మ, గులాబీ, సావిత్రి, లక్ష్మీలు పాల్గొన్నారు.

రూ.5లక్షలు వైఎస్సార్ భీమా అందించిన డా.చైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం పోలాకి జెడ్పీటిసి, నియోజకవర్గ యువ నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య, భాధిత పల్లి లక్ష్మీకి రూ. 5లక్షలు వైఎస్సార్ భీమా చెక్కు అందచేశారు. ఇటీవల ముద్దాడ వీధికి చెందిన పల్లి అప్పన్న భవనం పైనుండి జారిపడి మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి ప్రతినిధులు, తంగుడు జోగారావు, ముద్దాడ బైరాగి నాయుడు, వార్డ్ మెంబర్, తమదాన బాలకృష్ణ, పంచాయితీ ఈవో, సవర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టం తెలిసిన నాయకుడు జగనన్న

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజల కష్టాలను తెలుసుకొని అవి సమయానికి అమలు చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్. జగనన్నయని చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి అన్నారు. ఆయన శుక్రవారం చీపుర్లపాడు సచివాలయం పరిధిలో వరహాలమ్మపేట గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును ఎంపీటీసీ బొడ్డు అప్పన్న అధ్వర్యంలో పెంచిన పింఛన్లు రూ. 3వేలును అవ్వాతాతలకు వీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ వేళ ఈ కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేస్తున్నారని, అందులో భాగంగా ఈ హామీని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హనుమంతు దాలయ్య సచివాలయ అధికారులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అందరి మేలు కోసమే ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-సోంపేట : ప్రజలందరి మేలు కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు సోంపేట 1వ సచివాలయ పరిధిలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ దాసు ప్రారంభించి మాట్లాడారు. అన్నింటి కన్నా ముఖ్యమైన ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు శిబిరానికి హాజరయ్యారు. వైద్యులు, సిబ్బంది రోగులను పర్యవేక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వర్షప్రసాద్, ఇందుగు లక్ష్మీనారాయణ, సచివాలయాల సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లాలో క్రొత్తగా 4958 కార్డులు మంజూరు

- జాయింట్ కలెక్టర్ ఎం నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాలో క్రొత్తగా, 4958 కార్డులను మంజూరయ్యాయని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 6,70,325 కార్డుదారులకు ప్రతి నెలా బియ్యం మరియు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ద్వై వార్షిక పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులై ఉండి, ఆగష్టు, 2023 నుండి డిసెంబర్ 2023 మధ్య క్రొత్త రైస్కార్డు మరియు కార్డు విభజన కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి కొత్త బియ్యం కార్డులను మంజూరు చేయడం జరిగినది. క్రొత్తగా మంజూరు చేసిన కార్డుదారులకు జనవరి నెల నుండే బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ జరుగుతుంది. కావున క్రొత్తగా కార్డులు మంజూరు అయిన కార్డుదారు లందరూ, ఈ విషయం గమనించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న బియ్యం మరియు నిత్యావసర సరుకులను ఎండీయు వాహనాల ద్వారా ఇంటివద్దనే పొందవలసినదిగా తెలియజేయడమైనదని జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు చేయూతనివ్వాలి

- మున్సిపల్ కమిషనర్ ఓబులేసు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: విభిన్న ప్రతిభావంతులకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ హర్షవిల్లి ప్రాజెక్టు ఆర్గనైజర్ కల్లేపల్లి ఉషారాణి ఆధ్వర్యంలో క్లబ్ సహకారంతో స్థానిక బాపూజీ కళామందిర్ శుక్రవారం నిర్వహించిన కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నో చేస్తున్నప్పటికీ పౌరసమాజం కూడా ఇలాంటి కార్యక్రమాలకు అండగా నిలవాలన్నారు. హర్షవిల్లి లయన్స్ క్లబ్ ప్రాజెక్టు ఆర్గనైజర్ ఉషారాణి స్వచ్ఛందంగా రూ.70 వేలు వెచ్చించి 25 మందికి కృత్రిమ అవయవాలు సొంతంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కవిత మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలను వివిధ సంస్థల ద్వారా అందజేస్తున్నామని, గురుదేవ చారిటబుల్ ట్రస్టు దీనికి పెద్ద ఎత్తున సహకారం అందిస్తుందన్నారు. లయన్స క్లబ్ ఆఫ్ హర్షవల్లి అధ్యక్షురాలు కరణం శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ హారికాప్రసాద్, ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, లయన్స క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, గురుదేవ్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు స్మృతి, ప్రభ, పరీజా, రాజా, కుమార్, ఈవెంట్ మేనేజర్ సాయిబాబా, జేసీఐ గ్రీన్సిటీ పూర్వ అధ్యక్షురాలు మణిశర్మ, చేయూత అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, బ్లడ్బ్యాంక్ ప్రతినిధి మణికంఠ, స్వీప్ సంస్థ డైరెక్టర్ కొమ్ము రమణమూర్తి, సంఘ సేవకులు కె.వి.జె.రాధాప్రసాద్, నిక్కు హరిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్-7 ఆడిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ప్రముఖ టీవీ ఛానల్ జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోందన్నారు. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉంటే డ్రామా జూనియర్స్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్-7 ఆడిషన్స్లో పాల్గొనాలనుకునేవారు మునుపెన్నడూ పిల్లల్లోని టాలెంట్ను ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివిగల వీడియోను డ్రామా జూనియర్స్ ఎస్ సెవెన్ ఆడిషన్స్ డాట్ జీ5 డాట్ కామ్ లేదా డ్రామా జూనియర్స్ సీజన్ 7ఏ జీమెయిల్ డాట్ కామ్ లేదా వాట్సాప్ నంబరు 9100054301లో సంప్రదించాలని కోరారు.

పండగలా పెంచిన పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: వైయస్సార్ పింఛన్ కానుక ఈనెల నుంచి 250 రూపాయలు పెంచి 3 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని లండారిపుట్టుగ, సహలాల పుట్టుగ గ్రామాలలో పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాదయాత్రలో చెప్పిన మాటలన్నింటినీ నిలబెట్టుకుంటూ వచ్చారని తెలిపారు. పారదర్శకంగా రూపాయి లంచం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తున్నామని అన్నారు. ప్రతినెలా 1వ తేదీనే ప్రామాణికంగా చేసుకొని పింఛన్ అందజేసే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. ఈనెల 8వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వైయస్సార్ సిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై గ్రామసభ

విశాలాంధ్ర-కవిటి: గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సర్పంచ్ దూగాన భద్రాచలం అధ్యక్షతన దూగానపుట్టుగ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ లు, కల్వర్టులు, బోర్ వెల్స్, అసంపూర్తిగా ఉన్న భవనములు నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మాజీ జడ్పీ చైర్మన్ వైవీ సంస్మరణ సభ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వైవీ సూర్యనారాయణ సంస్మరణ సభ స్థానిక ఆనందమయి సమావేశ మందిరంలో శనివారం జరుగుతుంది.ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవుతారు.ఈ మేరకు రెవెన్యూ మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



విశాలాంధ్ర సంతబొమ్మాళి... విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలపై శ్రద్ధ ఉంచి విద్యలో రాణించాలని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బరాటం కామరాజు అన్నారు. శుక్రవారం తుంగం పంచాయతీలోకల పెద్ద తుంగ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్య అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాడుపూడిలో ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం జాడుపూడి గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంఎల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, తదితరులు హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రజా సంక్షేమం కోరి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, సర్పంచ్ పొందల ఢిల్లీరావు, ఎంపీటీసీ జామి జయ, ఆశా వర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర-కొత్తూరు... స్థానిక ఎంపిడిఓ కార్యలయం సమావేశం హాల్లో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన శిక్షణ జరిగిందీ. ప్రకృతి వ్యవసాయ విభాగం డి పి.ఎం ధనుంజయరావు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విద్యాలయం సభ్యులు దేవుళ్ళు ముఖ్య వక్తా లు గా ఈ శిక్షణ లో రైతులకు అవగాహన కల్పించారు ప్రకృతి వ్యవసాయం ఎలా లాభ సాటి అని వివరించారు. ప్రకృతి వ్యవసాయం కొత్తూరు ప్రాంత బాధ్యులు ఏం.ట్టి సూర్యనారాయణ ఈ శిక్షణ కార్యా క్రమాన్ని నిర్వహించారు.

7న బీసీ సామాజిక చైతన్య సభ

విశాలాంధ్ర-టెక్కలి : విశాఖలోని ఎఎస్ రాజా కళాశాల గ్రౌండ్ లో ఈ నెల 7న బీసీ సామాజిక చైతన్య సభను బీజేపి పెద్ద ఎత్తున నిర్వహించనుందని బీజేపి ఓబీసి మోర్చా మనేకి బాత ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ వంజంగి వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు పాల్గొంటారన్నారని, బిజెపి ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు ముఖ్య అతిథులు గా జాతీయ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వర, కేంద్ర మంత్రులు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ సభకు శ్రీకాకుళం జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీజేపి నాయకులు, కార్యకర్తలు, తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ జోనల్ ఇన్చార్జి రౌతు చిరంజీవరావు,యన్న శ్రీనివాసరావు, డొక్కరి పున్నయ్య, నడుపూరు లక్ష్మినారాయణ, బూరి సరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెంపు పింఛన్లు ఎమ్మెల్యే పంపిణీ

విశాలాంధ్ర-హిరమండలం: జన సంక్షేమ మే రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి,మావైస్సార్సీపీ ప్రభుత్వలక్ష్యమని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయఆవరణములో 2750 నుంచి 3000 రూపాయలకు పెంచిన పింఛన్లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడు చూ ప్రతీ ఒక్క అవ్వ తాత కు పింఛన్ ధైర్యాన్ని ఇస్తుందని, ఒక్క రూపాయి లంచం లేకుండా అర్హతే ప్రామాణికంగా ఏఒక్క అధికారి వద్ద గాని, ఏ ప్రజా ప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులువద్ద గాని మాకు పింఛను ఇప్పించండి మహా ప్రభో అని చేయి చాపకుండా సీఎం జగనన్న పింఛను ప్రతి ఏడాది 250 రూపాయలు పెంచుకుంటూ నేరుగా అర్హులైన మీకు అందిస్తున్నారని పింఛన్ దారులు కు తెలియజేశారు, కొత్తగా 81 పింఛన్లు మండలం నకు మంజూరు కాగా, పాతవి 6028 మండలంలో అన్నిరకాల పింఛన్లు ఉన్నాయని ఎంపీడీఓ బి.శైలజ వెల్లడించారు,, ఈసందర్భంగా సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే శాంతి పాలాభిషేకం నిర్వహించారు. కేజీబీవీలో 8వ తరగతి చదువు చున్న 42 మంది విద్యార్థునిలకు సెల్ టాబ్ లుఎమ్మెల్యే అంద జేశారు..మరి కొద్దిరోజుల్లో రానున్న అసెంబ్లీ ఎన్ని కల్లో పాతపట్నం వైస్సార్సీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నాఫ్యాన్ గుర్తు కే ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీ తో ఆదరించాలని తద్వారా సీఎం జగన్ మళ్ళీ సీఎంఅవుతారని పిలుపు నిచ్చారు,, ఈ కార్యక్రమం లో జె సి ఎస్ మండలకన్వీనర్ ఎవి సురేష్, వైస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, సర్పంచ్ డి సుందరమ్మ, ఈఓ నర్సింగ్ రావు, ఈఓ పి ఆర్డీ పి నాగమణి, ఏఎంసి చైర్మన్ ప్రతినిధి సారిపిల్లి హరి, ఎం ఈఓ టి షణ్ముఖ రావు, కేజీబీవీ ఎస్ ఓ కృష్ణ వేణి సర్పంచ్ లు వి చిరంజీవి, చిన్నయ్య, వైస్సార్సీపీ కార్యకర్తలు, పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష

ఎం ఎల్ సి నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఎం ఎల్ సి నర్తు రామారావు అన్నారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని లండారిపుట్టుగ గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎల్ సి నర్తు రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కూడా ఒకటి అని అన్నారు.సీఎం జగన్ తండ్రి వైఎస్సార్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పలు మార్పులు చేసి విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో దీన్ని మరింతగా లబ్దిదారుల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది ఈ సందర్భంగా తెలిపారు.ఇందుకోసం ఆరోగ్య శ్రీ పథకంపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని వైసీపీ సర్కార్ నిర్ణయించిందనీ అన్నారు.ఈ మేరకు ఆదేశాలు ఇస్తోందని అన్నారు.ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల్ని చేరువ చేసేందుకు ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండో దశ ప్రారంభం అయిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ, వైద్యులు పైడి సతీష్, రాకేష్, డి కవిత, వైసీపీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు,పి ఎం తిలక్, వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్ విజేత బొరివంక

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి ఎస్విజే విద్యాసంస్థలలో ఇచ్చాపురం నియోజకవర్గ స్థాయి ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ హై స్కూల్స్ నుండి 136 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు వి ఇంద్రాషా, ఆర్ శ్రీకర్,తృతీయ స్థానం ఆర్.బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్ జ్ఞానాశ్వర్ కైవసం చేసికున్నారు.అలాగే నియోజకవర్గంలోని ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా ప్రథమ,ద్వితీయ స్థానాలు బహుమతులు అందజేశారు. అనంతరం ఇటీవల సబ్ ఇన్స్పెక్టర్ ఎంపికైన ఎస్ వి జె పూర్వ విద్యార్థి నర్తు నేతాజీ ని ఎస్ వి జె విద్యాసంస్థలు కరస్పాండెంట్ బి వి వి ప్రసాద్ రావు చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ వి జే విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి ప్రసాద రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిరంతరం శ్రమించాలని కష్టబడి చదివితే మంచి ఫలితాలు సాధించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్విజే సిబ్బంది, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం నూతన కార్యవర్గ సమావేశం



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం నూతన కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక చైతన్య సహకార జూనియర్ కళాశాలలో జరిగిందని ఫౌండర్ ప్రెసిడెంట్ జేసి శ్రీకాకుళం జామి భీమశంకర రావు తెలిపారు. నూతన కార్యవర్గ సమావేశంలో భాగముగా జెసిఐ శ్రీకాకుళం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కూన అనిల్ కుమార్ ను పరిచయం చేస్తూ, రానున్న రోజులలో జెసిఐ శ్రీకాకుళం చేయదగిన సేవలను వివరించారు. నూతన అధ్యక్షుడు కూన అనిల్ కుమార్ మాట్లాడుతూ నాకు ఈ సదావకాశాన్నిచ్చిన జెసి భీమశంకర్ రావు, జేసీ నటుకుల మోహన్ లకు, అలాగే నూతన కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో ప్రతి ఒక్క సభ్యుణ్ణి కలుపుకుంటూ, ప్రతి కార్యక్రమాన్ని సేవా దృక్పథంతో నిర్వర్తిస్తానని తెలిపారు. సెక్రెటరీ జామి హరీష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి, సెక్రెటరీగా బాధ్యతను అప్పగించిన ఫౌండర్ ప్రెసిడెంట్ భీమ శంకరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెసి మధు మాట్లాడుతూ గత కొంతకాలంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, నన్ను గుర్తించి, నూతన కార్యవర్గంలో ట్రెజరర్ గా అవకాశమిచ్చినందుకు, ప్రతి ఒక్క కార్యవర్గ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా నూతన కార్యవర్గ సభ్యులందరినీ ఫౌండర్ ప్రెసిడెంట్ జామి భీమ శంకరరావు పరిచయం చేసి, ఆదివారం జరగబోయే పరిచయ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ డా. టి. మణికంఠ,ఉర్లం. శివతేజ, డైరెక్టర్ ప్రభాస్ సూర్య పద్మభూషణ్ సాయి, జాడ సాయి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్యతతోనే నాణ్యమైన ఉత్పత్తులు : కెవికె శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: నైపుణ్యతతోనే నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని పుట్టగొడుగుల పెంపకంలో యువ రైతులకు శిక్షణ అందించిన శాస్త్ర వేత్తలు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస లో ఆత్మా వారి ఆర్థిక సౌజన్యంతో వారం రోజులపాటు డిసెంబర్ 30 నుంచి నుంచి శుక్రవారం వరకు శిక్షణ కార్యక్రమాన్ని అందించారు. పుట్టగొడుగుల పెంపకం పై యువ రైతులకు శిక్షణ కార్య క్రమం శుక్రవారంతో ముగిసిందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ ముగింపు ఉత్స వంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఏ రామ చంద్ర రావు పాల్గొని యువత ఉత్సాహంతో పుట్టగొడుగుల పెంపకంని నేర్చుకున్నారని తెలిపారు. అనంతరం యువ రైతులకు శిక్షణ సర్టిఫికెట్లను అందించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి సునీత మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో యువత పుట్ట గొడుగు ల పెంపకంలో వివిధ నైపుణ్యత లను నేర్చు కున్నారని అన్నారు. కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ అనూష మాట్లాడుతూ శిక్షణ లో భాగం గా వివిధ శాస్త్రవేత్తల తో తరగతులు నిర్వ హించడం జరిగిందని వారం రోజుల్లో వారి చేతనే పుట్టగొడుగులను సాగు చేయించడం మరియు ప్రాంతీయంగా ఉన్నటువంటి పుట్ట గొడుగుల యూనిట్ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లు మరియు రైతులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ముఖ్యమంత్రి జగనన్న

బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పేదల పెన్నిధి మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అన్నారు. శుక్రవారం ఓ.వి.పేట గ్రామంలో పింఛన్లు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ జనవరి నెల నుండి నూతనంగా పెన్ష న్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలావుండగా ఈనెల నుండి వై.ఎస్.ఆర్. పెన్షన్ భరోసా రూ.3000 చొప్పున లబ్ధిదా రులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మా జమ్మ ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.